# మై డియర్ ట్యాంకిక్

## కె. కుమారి

ఆ రోజు సాయంకాలం ప్రణుతి ఒక మంచి పని చేసింది ప్రణుతి చేసే పనులెపుడూ మంచివిగానే వుంటాయి ఇంతటి మంచి ఆలోచనలు ఆ చిన్ని బుర్రకెలా తడతాయో ఎంత ఆలోచించినా మాకు అర్థం కాదు తీరా ప్రణుతి చేత కార్య రూపం దాల్చిన తరువాత మేమెందుకు చేయలేకపోయామా ఆ పని అని కూడా బాధ కలుగుతుంది ఈ మధ్యనే వరద బాదితుల సహాయార్థం ఇద్దరు స్నేహితులను వెంటేసుకుని ఇంటింటికీ తిరిగి చందాలు వసూలు చేస్తూ మా యింటికే వచ్చింది! కనీసం ఒక్క రోజు జీతమైనా సహాయం చేయాలనే చిన్న ఆలోచన అప్పటికిగానీ నాకు తట్టలేదు

ఇంతకూ ఆ రోజు ప్రణుతి ఏం చేసిందంటే సాయంకాలం కాన్వెంట్‌నుండి వస్తూ వస్తూ మామూలుగా భుజాన వ్రేలాడే పుస్తకాల సంచీతో పాటు ఇంకో చంకలో ఒక చిన్న కుక్క పిల్లతో వచ్చింది నేనప్పటికే ఆఫీసు నుండి ఇంటికి వచ్చి వరండాలో కూర్చుని శ్రీమతి గారందించిన కాఫీ త్రాగుతూ ప్రణుతి కోసమే ఎదురు చూస్తున్నాను

ఈ కుక్క పిల్ల ఎక్కడిదమ్మా? అంటూ కుర్చీలోంచి లేచి దాన్నిఅందుకోబోయాను

నా ప్రశ్నను పట్టించుకోకుండానే ఈ బ్యాగ్ తీసుకో డాడీ? అంటూ పుస్తకాల సంచీని నాకందించి కుక్క పిల్లను మెల్లగా క్రిందికి దించింది తన మృదువైన చేతులతో దానిని తల నుండి తోక వరకూ నెమ్మదిగా నిమిరింది క్రొత్త ప్రదేశానికి వచ్చిందనేమో పాపం ఆ చిన్న కుక్క పిల్ల పడుకుని పరిసరాలని ఆశ్చర్యంగా కళ్ళు మాటి మాటికీ మూస్తూ తెరుస్తూ చూడసాగింది

ఎక్కడ తెచ్చావమ్మా ఈ కుక్కపిల్లని? చాలా బాగుంది! అన్నాను నిజానికి ఆ కుక్కపిల్ల చాలా బాగుంది పైగా జాతిది! తెల్లని రంగు ముట్టుకుంటే మాసిపోయే విధంగా వుంది ఒళ్ళంతా తెల్లటి మృదువుగా పొడవైన వెంట్రుకలు విసనకర్ర లాంటి పొడవైన తోక నిశ్చలమైన కొలనులో రెండు కలువ పువ్వుల్లాగ గుండ్రటి ముఖంలో రెండు స్వచ్ఛమైన కళ్ళు

నా ఆలోచనలు భంగపరుస్తూ కొబ్బరి చెట్టు అంటీ లేదు డాడీ! వాళ్ళింట్లో తెచ్చాను! అంది ప్రణుతి

ఆ మాటలకు నాకు నవ్వొచ్చి ఆవిడెవరమ్మా? అన్నాను

నీకు తెలియదులే డాడీ! నా ఫ్రెండ్ రోహిణీ వాళ్ళమ్మ అంది ఆ తరువాత బుజ్జి కుక్కను తీసుకుని శారదకు చూపించడానికి లోపలికెళ్ళింది ఏం చెస్తుందో చూద్దామని నేనూ వెంబడించాను

అమ్మా! గ్లాసు పాలు కావాలి అంది ప్రణుతి

ఫ్లాస్కులో కాఫీ వుంది ఇస్తానుండు అంది శారద తన పనిలో నిమగ్నమై ఇటువైపు చూడకనే

పాలు నాక్కాదమ్మా! దీనికి! అంటూ కుక్కపిల్లనురెండు చేతులతో పైకెత్తి శారదకు చూపించింది

ముద్దులొలికే కుక్కపిల్లను చూడగనే శారద మండిపడింది ఈ దరిద్రాన్ని ఎక్కడినుండి మోసుకొచ్చావే? ముందు దీన్ని వీధిలో పారేయ్! అంది

ప్రణుతి ఎదురుచూడని పరిణామమది తల్లిని ఒప్పించలేక ఏం మాట్లాడాలో తెలియక కళ్ళ నీళ్ళు పెట్టుకుని నిల్చుంది వాతావరణాన్ని తేలిక పరచాలనే వుద్దేశ్యంతో పోనీలే శారదా! ఈ కుక్కపిల్ల మనింటోనే వుంటుంది ప్రణుతి ఆడుకోవడానికి బాగుంటుంది మనమేం పెడితే అది తింటుంది మనతో పాటే వుంటుంది అన్నాను

ఇప్పటికే యింటి పనితో చస్తున్నాను దానికి స్కూలుకి వెళ్ళే టైంకి మీరు ఆఫీసుకి వెళ్ళే వేళకి అన్నీ అమర్చలేక పోతున్నాను పైగా ఇదెక్కడి పీడండీ? అంది శారద

అబ్బా! శారదా! కోపం వస్తే నీ నోటిని కంట్రోల్ చేసుకో లేవు కదా? అన్నాను నేను కొంచెం కోపంగానే

దీనికేం కావాలో అన్నీ నేను చూసుకుంటాను దీనిగురించి మీరేం పట్టించుకో నక్కరలేదు! అంది సడన్‌గా ప్రణుతి

ఇంకేం! నీకా బెంగ లేదుగా? అన్నాను శారదతో కొంచెం ఎగతాళిగా

మీ తండ్రీ కూతుళ్ళు ఎట్లైనా ఊరేగండి నాకేం! అంటూ విసురుగా బయటకు వెళ్ళిపోయింది శారద

తరువాత ఒక గ్లాసుడు పాలు ఒక పాత్రలో పోసి ప్రణుతి దాని ముందుంచింది పాపం బాగా ఆకలిగా వున్నదేమో! మొత్తం తాగేసింది ఒక మూలకి వెళ్ళి చుట్టుచుట్టి తిరిగి పడుకుని గుర్రుపెట్టి నిద్రపోసాగింది

నాన్నా! రేపు దీనికొక బెల్ట్ చైను తీసుకురా! అంద

అలాగే లేమ్మా! ఇది తినడానికి రోజూ ఏం పెట్టాలి? అన్నాను దాని గురించి బాగా లిటరేచర్ సంపాయించింది ప్రణుతి

వుదయం పాలు బిస్కట్స్ మధ్యాహ్నం కొద్దిగా అన్నం మళ్ళీ సాయంకాలం పాలు బిస్కట్స్. రాత్రికి మళ్ళీ అన్నం మధ్య మధ్యలో ఏవైనా చిరుతిళ్ళు అదనంగా రెండు రోజుల కోసారి ఎగ్స్ కానీ మటన్ కానీ పెడితే ఆరోగ్యంగా వుంటుంది అంటూ తన పాఠాన్ని పూర్తి చేసింది

ఇంతలో వంటింట్లోంచి పాత్రలు శబ్దం కావడంతో భోజనాలు రెడీ అన్నదానికి సంకేతంగా భావించి శారదకు ముక్కు మీద కోపం అన్న ఒక్క దోషం లేకపోతే ఎంత మంచిదో కదా! అనుకుంటూ ప్రణుతిని తీసుకుని లోపలి కెళ్ళాను

రేపటి నుండి అర లీటరు పాలు ఎక్కువగా తీసుకో!" అన్నాను శారదతో దానికేం సమాధానం చెప్పకుండా మౌనంగా వడ్డించసాగింది హు ఇక ఆవిడగారిని ప్రసన్నురాలిని చేసుకొనే సీన్ నాకు అసన్నమయిందని అనుకున్నాను

"బేబీ! కుక్క వల్ల ఉపయోగాలేమిటమ్మా?? అన్నాను

వూ ఆడుకోవచ్చు! అంటూ తనకు తెలిసిన దాన్ని చెప్పింది ప్రణుతి

ఇంకా! అన్నాను శారద వైపు ఓరకంట చూస్తూ

నాకు తెలియదు నీవు చెప్పు డాడీ! అంది

దొంగలు వచ్చినచో మొరుగును క్రొత్త వాళ్ళను చూసినా కూడా మొరుగుననుకో! ముఖ్యమైనటువంటిది కుక్క విశ్వాసమైన జంతువు ఇంకా చెప్పబోయేంతలో విశ్వాస మంటే ఏమిటి నాన్నా? అంటూ ప్రణుతి అడ్డు తగిలింది

అంటే కొంచెం ఆలోచించుకుని మమ్మీ ప్రక్కింటి ఆంటీ వాళ్ళతో అంటుంటూంది చూడు మా వారెంత మంచివారో! నన్ను కట్నం తీసుకో కుండా పెళ్ళి చేసుకున్నారు అని అంటే నేనేదో మీ అమ్మకు సహాయం చేశానని దానికి బదులుగా నామీద అది అదంటే అదే విశ్వాసం చూపిస్తుందన్న మాట అన్నాను

ఆ దెబ్బతో సంతోష సూచనగా శారద పెదవులు విచ్చుకున్నాయి ఇక చాలించండి మీ కోతలు ఆ కుక్కపిల్ల ఇంట్లో వుండాలంటే కొన్ని షరతులు పాటించాలి అది ఇంట్లో తిరగడానికి వీలు లేదు గొలుసుతో వీధి వరండాలో కట్టేయండి ఇంటి లోపల ఏదైనా వెధవ పనులు చేసిందంటే దాని కాళ్ళు విరగ్గొట్టి వీధిలోకి తరిమేస్తాను అంది సీరియస్‌గా


యు ఆర్ వెరీ లక్కీ బేబీ! ఎలాగయితేనేం! మీ అమ్మ ఒప్పుకుంది అంటూ అన్నం కలిపిన ముద్ద ప్రణుతి నోట్లోపెట్టాను

భోజనాలయిన తరువాత ప్రణుతి ఒక కోరిక కోరింది డాడీ! దాన్ని నా పక్కమీద పడుకోబెట్టు కుంటాను అని

వద్దమ్మా! రాత్రిపూట అది పాస్ కెళ్ళిందంటే అసహ్యంగా వుంటుంది అన్నాను

వెళ్ళదులే డాడీ! అది అసలు నిద్ర లేవదుగా! చూడు ఎలా మత్తుగా నిద్రపోతూందో! అంటూ మూల పడుకుని వున్న కుక్కపిల్లను చూపించింది

ప్రణుతి కుక్కపిల్లను కావాల్సిన దానికంటే ఎక్కువగా అభిమానిస్తోందని అనుకున్నాను మొదటి రోజు కదా! పది రోజులు గడిస్తే అంతా



సర్దుకుంటుందని "సరేలే!" అన్నాను

రాత్రి రెండు గంటలపుడు ఎవరో నన్ను తట్టి లేపుతున్నట్టుగా అన్పించింది. మెల్లగా తెలివి తెచ్చుకుని చూసేసరికి ప్రణుతి నా దగ్గర కూర్చుని నన్ను పిలుస్తోంది. అన్ని సంవత్సరాలుగా అది పుట్టినప్పటి నుండి రాత్రి మధ్యలో లేవలేదు మరి! కంగారుగా "ఏమ్మా! ఏమైంది?" అన్నాను.

"అది పాస్ కెళ్ళాలేమో నాన్నా" అంటూ దీనంగా కుక్కపిల్ల వైపు చూపించింది. అది బెడ్‌మీద వాసన చూసుకుంటూ ఆ చివరకు, ఈ చివరకూ తిరుగుతూంది. దాన్ని తీసుకుని కాంపౌండ్ లోకి వచ్చి క్రిందికి వదిలాను ప్రణుతి ఆలోచన నిజమయింది. నేలమీద వాసన చూసుకుంటూ కొంచెం దూరం వెళ్ళి, రెండు పనులూ కానిచ్చింది చంద్రుడు నడినెత్తి మీదినుంచి మల్లెపూల వర్షంలా వెన్నెలలు కురిపిస్తున్నాడు. కొబ్బరాకులు మత్తెక్కి వూగుతూ, చల్లని పవనాలు వీస్తున్నాయి. గులాబీలు సుమధుర పరిమళాలతో ఎన్నో కోరికలను రేపుతున్నాయి. ఇంతటి ప్రశాంతమైన వాతావరణాన్ని చూడగలిగి నందులకు ప్రణుతికి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను శారదను నిద్ర లేపుదామనుకున్నాను. కానీ మళ్ళా ఎందుకో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

పాదాలమీద చల్లగా తగలగా క్రిందికి చూశాను. కుక్కపిల్ల ప్రేమగా తన నాలుకతో నాకుతోంది. దానికేం సంతోషం వేసిందో మరి... కుయ్.. కుయ్.... మంటూ రెండు గెంతులు గెంతి కాంపౌండ్ అంతా పరుగెట్ట సాగింది. ప్రణుతి తన నిద్దురను కూడా మరిచిపోయి దానితో పాటు పరుగెట్టసాగింది.




కొంచెం సేపు ఆడుకున్న తరువాత ఇద్దరిని తీసుకెళ్ళి పడుకో బెట్టాను

* * * *

ఉదయం నేను నిద్ర లేచేటప్పటికి, ప్రణుతి కుక్కపిల్లకు స్నానం చేయించి, ఎండలో వుంచి టవల్‌తో దాన్ని తుడుస్తోంది దానికోసమని విడిగా ఒక సబ్బును వుంచింది అలాగే అన్నం తినడానికి ఒక కంచం, పాలు తాగడానికి పాత్ర కూడా దానికోసమని ప్రత్యేకించింది ఇన్ని మంచి పద్ధతులు ప్రణుతి కెలా తెలిసాయో కదా" అనుకున్నాను. ఆ తరువాత కడుపు నిండా పాలు తాగించింది ముద్దుగా దాని ముఖం మీద ముద్దు పెట్టుకుంది కుక్కపిల్ల కూడా తగిన రెస్పాన్స్ ఇచ్చింది నాలుకతో సడన్‌గా ప్రణుతి చెంపమీద ముద్దు ఎక్స్‌ప్రెస్ చేసింది

ప్రణుతి టిఫిన్‌చేసి స్కూలు కెళుతూ నాకు, శారదకు 'టా!టా' చెప్పింది. వీధిలోకి వెళ్ళి మరచిపోయిన దానిలా మళ్ళీ వెనక్కు వచ్చింది ఎయ్! టా' టా అంది కుక్కపిల్లతో. దానికేదో అర్థమైనట్టు లేచి ప్రణుతి దగ్గరకు పరుగెత్తుకెళ్ళింది. దానిని ఆప్యాయంగా నిమురుతూ దీనికో పేరు పెట్టాలి' అనుకుంది మనసులో ప్రణుతి


సాయంకాలం స్కూలునుండి నలుగురు స్నేహితులను వెంటేసుకొచ్చింది ప్రణుతి.


'డాడీ' మా ఫ్రెండ్స్‌కు టీపార్టీ యివ్వాలి అంది ప్రణుతి.

ఎందుకేమిటి?" అంది శారద లోపలినుండి వస్తూ

"మన కుక్కపిల్లకు ఇప్పుడు పేరు పెట్టబోతున్నాను కదా?' అంది

ఛ... కనీసం ఈ ఆలోచన కూడా నాకు తట్టనందుకు నన్ను నేను తిట్టుకున్నాను




"పేరు పెట్టాలని ఎవరు చెప్పారమ్మా?" అన్నాను. ఈ ఐడియా దీనికెలా తట్టిందా అనుకుంటూ.

"ఒకరు చెప్పాలేమిటి? పేరు లేకుండా దాన్నేమని పిలవాలి?" అంది

ప్రణుతి, 'ఇంకొకరికి నామకరణం చేయగా ఎపుడూ చూడనూ లేదు, కనీసం ఆ సందర్భాన్ని గురించి వినికూడా వుండలేదు మరి పేరు పెట్టాలనే ఆలోచన ఎందుకొచ్చిందో!.....బహుశా వంశపారంపర్యంగా వచ్చే జీన్స్ యొక్క ప్రభావం కాబోలని సరిపెట్టుకున్నాను

"ఏం పేరు పెట్టాలనుకుంటున్నావు?" అన్నాను. "నీవొక పేరు చెప్పు డాడీ. "జూలీ!" నాకు బాగా నచ్చిన పేరు అది. చెప్పాను

"ఊ... ఆడపేరులాగా వుంది. ఇది మగ పిల్ల కాదా డాడీ? నువ్వు చెప్పమ్మా?" అంది.

"అయితే.... రాము" అంది శారద. బహుశా ఈ పిడకి ఎక్కువగా నచ్చిన పేరేమో అని అనుకున్నాను

"మరీ పాతదిగా వుందమ్మా!" అంది ప్రణుతి పేరు కుదరలేదన్న బాధతో.

'నీకు నచ్చిన పేరు చెప్పమ్మా!" అన్నాను.

"మనమేం పేరు పెట్టాలనుకున్నామే!" అంది ప్రణుతి స్నేహితులవైపు చూస్తూ. ఓహోముందే నిర్ణయించుకుని వచ్చారన్నమాట.

అందరూ కోరస్‌లో "ట్వింకిల్" అన్నారు. ఆ పేరు అద్భుతంగా వుందని నేను, శారద ఒప్పుకోక తప్పలేదు శారద అందరికీ టీ, బిస్కట్స్ అందించింది కుక్కపిల్లను తీసుకొచ్చి టేబిల్‌పై కూర్చోబెట్టింది ప్రణుతి.

"ట్వింకిల్, ట్వింకిల్, లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యు ఆర్
అప్ అబౌవ్ ది వరల్డ్ సోహై
లైక్ ఎ డైమండ్ ఇన్‌ది స్కై" అంటూ అదేదో పేరంటపు పాటలాగ అందరూ లయబద్ధంగా పాడసాగారు.

"ట్వింకిల్" అంది ప్రణుతి గట్టిగా రెండు చెవులూ ముందుకూ, వెనక్కూ ఊపింది కుక్కపిల్ల

# మై డియర్ ట్వింకిల్

వింటున్నట్టుగా మళ్ళీ "ట్వింకిల్" అంది. ఈసారి తలతిప్పి చూసింది ప్రణుతివైపు. "ట్వింకిల్" ఇంకోసారి అంది. తోక ఊపుకుంటూ లేచి నిల్చుంది. ఒక్క వూపున క్రిందకు దూకి, కాంపౌండులోకి పరుగెత్తుకెళ్ళింది. అందరూ దాన్ని "ట్వింకిల్, ట్వింకిల్" అని పిలుస్తూ వెళ్ళిపోయారు.

వారం రోజులు అలవాటు పడ్డ తరువాత "ట్వింకిల్" అని పిలిస్తే ఎక్కడున్నా పరుగెత్తుకొచ్చేది. రోజూ సాయంకాలం పూట దానితో ఆడుకోడానికి అలవాటు పడింది ప్రణుతి. శారద కూడా దాని చిలిపి చేష్టలను నవ్వుతూ గమనిస్తుండేది.

ఒక రోజు శారద ట్వింకిల్‌ని ఇంట్లో వుంచి తాళంవేసి బజారుకు వెళ్ళాల్సి వచ్చింది. ఓ రెండు గంటల తరువాత ఇంటికొచ్చి తలుపు తీసేసరికి, అది మీదిమీది కెగబడుతూ, కాళ్ళచుట్టూ తిరుగుతూ, కుయ్. కుయ్.. మని రాగాలు తీస్తూ ప్రేమగా తన కాళ్ళు రెండూ నాకుతూ, నానాహంగామా చేసింది. దానితో ట్వింకిల్ మీద గల ద్వేషమంతాపోయింది శారదకు

అలాగా ఓ రెండు నెలలు అందరికీ హాయిగా గడిచిపోయాయి మా ట్వింకిల్‌తో.

"శారదా! నా ఎల్‌టిఫ్. సి శాంక్షన్ అయింది. రేపే మనందరం ఊరెళ్ళిపోతున్నాము ఒక్క నెల రోజులు హాయిగా గడిపి వద్దాం!" అన్నాను. ఆ న్యూస్‌కు శారదచాలా సంతోషించింది. శారదదీ, నాదీ ఒకే ఊరు కావడంవల్ల, ఆమె తరఫు నుండో, నావైపు నుండో ఎవరో ఒకరు అపుడపుడూ వచ్చేవారు. 'అందువల్ల 'మాకు మా ఊరు వెళ్ళడం అంత అవసరమనిపించలేదు. ఇప్పటికైనా వెళ్ళడం శారద పోరగా, పోరగా కుదిరింది.

ప్రణుతి స్కూలునుండి రాగానే ఈ విషయం చెప్పాను ఊరంటే అది సంబరపడిపోయింది. 'మరి' మన ట్వింకిల్‌ని కూడా తీసుకెళ్దామా?" అంది

'అసలు దాని ప్రసక్తే మరిచిపోయాము. అంత దూరం'దాన్నెలా తీసుకెళ్ళగలము? పైగా విచిత్రంగా వుంటుంది కూడా!

"ప్రక్కింటి ఆంటీ వాళ్ళ యింట్లో వదిలి వెళదాం బేబీ! మళ్ళీ మనం తొందరగా వచ్చేస్తాం కదా!" అన్నాను.

"వాళ్ళు సరిగా చూసుకోరేమో డాడీ!" అంటూ తన అనుమానాన్ని వ్యక్తం చేసింది.

"మనం చెప్దామమ్మా! పాలవాణ్ణి పాలు వాళ్ళింట్లో పోయమందాం! దాని బిస్కట్లు వాళ్ళ కిద్దాం!' అన్నాను అన్యమనస్కంగానే "సరే" అంది ప్రణుతి, ఆ మరుసటి రోజు బయలుదేరి ఊరువెళ్ళాము.

* * *

ఆ రోజు రాత్రి అలవాటు ప్రకారం రెండు గంటలకు మెలుకువ వచ్చింది ప్రక్కకు తిరిగి చూశాను. ప్రణుతి లేచి కూర్చుని, దేని కోసమో బెడ్ మీద వెతుకుతోంది. "ఏమిటమ్మా!" అన్నాను. "ట్వింకిల్ ఏది నాన్నా?" అంది. "అది ఇక్కడ లేదమ్మా! అక్కడ మనింట్లో... అదే... ఇంజనీర్ ఆంటీ వాళ్ళింట్లో వుంది. ఇది తాతయ్య యిల్లు" అన్నాను. పరిసరాలు ఒకసారి గమనించి "ట్వింకిల్ ఎలా వుందో!" అనుకుంటూ పడుకుంది.

ఉదయం నేను నిద్ర లేవగానే, "నాన్నా నాకు ట్వింకిల్‌ని చూడాలని వుంది!" అంటూ బాంబు పేల్చింది ప్రణుతి.

"ఇల్లు విడిచి రెండు రోజులైనా కాలేదు. అపుడే బెంగేమిటమ్మా! ఆంటీ వాళ్ళు బాగానే చూసుకుంటారు కదూ!! ఇంకో రెండు వారాలు వుండి వెళ్ళిపోదాము" అంటూ సముదాయించాను.

"ఉహూ.. నాకిపుడే వెళ్ళిపోవాలి!" అంటూ మంకుపట్టు పట్టింది

"సరేలే! ముందు వెళ్ళి టిఫిన్ చేసిరా!" అన్నాను.

"నిజమేనా?" రెట్టించి అడిగింది

'వెళదాం!' అన్నాను.

నా బాల్య స్నేహితుడిని కలుసుకోవడానికి ప్రక్క




కొంచెం సేపు ఆడుకున్న తరువాత ఇద్దరిని తీసుకెళ్ళి పడుకో బెట్టాను

సర్దుకుంటుందని "సరేలే!" అన్నాను

రాత్రి రెండు గంటలప్పుడు ఎవరో నన్ను తట్టి లేపుతున్నట్టుగా అన్పించింది. మెల్లగా తెలివి తెచ్చుకుని చూసేసరికి ప్రణుతి నా దగ్గర కూర్చుని నన్ను పిలుస్తోంది. అన్ని సంవత్సరాలుగా అది పుట్టినప్పటి నుండి రాత్రి మధ్యలో లేవలేదు మరి! కంగారుగా "ఏమ్మా! ఏమైంది?" అన్నాను.

"అది పాస్ కెళ్ళాలేమో నాన్నా!" అంటూ దీనంగా కుక్కపిల్ల వైపు చూపించింది. అది బెడ్‌మీద వాసన చూసుకుంటూ ఆ చివరకు, ఈ చివరకూ తిరుగుతూంది. దాన్ని తీసుకుని కాంపౌండ్ లోకి వచ్చి క్రిందికి వదిలాను ప్రణుతి ఆలోచన నిజమయింది. నేలమీద వాసన చూసుకుంటూ కొంచెం దూరం వెళ్ళి, రెండు పనులూ కానిచ్చింది. చంద్రుడు నడినెత్తి మీదినుంచి మల్లెపూల వర్షంలా వెన్నెలలు కురిపిస్తున్నాడు. కొబ్బరాకులు మత్తెక్కి వూగుతూ, చల్లని పవనాలు వీస్తున్నాయి గులాబీలు సుమధుర పరిమళాలతో ఎన్నో కోరికలను రేపుతున్నాయి. ఇంతటి ప్రశాంతమైన వాతావరణాన్ని చూడగలిగి నందులకు ప్రణుతికి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను. శారదను నిద్ర లేపుదామనుకున్నాను. కానీ మళ్ళా ఎందుకో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాను.

పాదాలమీద చల్లగా తగలగా క్రిందికి చూశాను. కుక్కపిల్ల ప్రేమగా తన నాలుకతో నాకుతోంది. దానికేం సంతోషం వేసిందో మరి ... కుయ్. కుయ్... మంటూ రెండు గొంతులు గొంతి కాపౌండ్ అంతా పరుగెట్ట సాగింది. ప్రణుతి తన నిద్దురను కూడా మరిచిపోయి దానితో పాటు పరుగెట్టసాగింది.




* * * *

ఉదయం నేను నిద్ర లేచేటప్పటికి, ప్రణుతి కుక్కపిల్లకు స్నానం చేయించి, ఎండలో వుంచి టవల్‌తో దాన్ని తుడుస్తోంది దానికోసమని విడిగా ఒక సబ్బును వుంచింది అలాగే అన్నం తినడానికి ఒక కంచం, పాలు తాగడానికి పాత్ర కూడా దానికోసమని ప్రత్యేకించింది ఇన్ని మంచి పద్ధతులు ప్రణుతి కెలా తెలిసాయో కదా" అనుకున్నాను. ఆ తరువాత కడుపు నిండా పాలు తాగించింది ముద్దుగా దాని ముఖం మీద ముద్దు పెట్టుకుంది. కుక్కపిల్ల కూడా తగిన రెస్పాన్స్ ఇచ్చింది నాలుకతో సడన్‌గా ప్రణుతి చెంపమీద ముద్దు పెట్టేసింది

ప్రణుతి టిఫిన్‌చేసి స్కూలు కెళుతూ నాకు శారదకు 'టాటా!' చెప్పింది. వీధిలోకి వెళ్ళి మరచిపోయిన దానిలా మళ్ళీ వెనక్కు వచ్చింది ఎయ్! టా టా అంది కుక్కపిల్లతో. దానికేదో అర్థమైనట్టు లేచి ప్రణుతి దగ్గరకు పరుగెత్తుకెళ్ళింది దానిని ఆప్యాయంగా నిమురుతూ దీనికో పేరు పెట్టాలి' అనుకుంది మనసులో ప్రణుతి


సాయంకాలం స్కూలునుండి నలుగురు స్నేహితులను వెంటేసుకొచ్చింది ప్రణుతి.


"డాడీ! మా ఫ్రెండ్స్‌కు టీపార్టీ యివ్వాలి అంది ప్రణుతి.

ఎందుకేమిటి" అంది శారద లోపలినుండి వస్తూ.

మన కుక్కపిల్లకు ఇప్పుడు పేరు పెట్ట బోతున్నాను కదా?" అంది

ఛ.. కనీసం ఈ ఆలోచన కూడా నాకు తట్టనందుకు నన్ను నేను తిట్టుకున్నాను






# మై డియర్ ట్వింకిల్

"పేరు పెట్టాలని ఎవరు చెప్పారమ్మా?" అన్నాను. ఈ ఐడియా దీనికెలా తట్టిందా అనుకుంటూ.

"ఒకరు చెప్పాలేమిటి? పేరు లేకుండా దాన్నేమని పిలవాలి?" అంది

ప్రణుతి, 'ఇంకొకరికి నామకరణం చేయగా ఎపుడూ చూడనూ లేదు, కనీసం ఆ సందర్భాన్ని గురించి వినికూడా వుండలేదు. మరి పేరు పెట్టాలనే ఆలోచన ఎందుకొచ్చిందో! ....బహుశా వంశపారంపర్యంగా వచ్చే జీన్స్ యొక్క ప్రభావం కాబోలని సరిపెట్టుకున్నాను

"ఏం పేరు పెట్టాలనుకుంటున్నావు?" అన్నాను. "నీవొక పేరు చెప్పు డాడీ.' "జూలీ!" నాకు బాగా నచ్చిన పేరు అది. చెప్పాను.

"ఊ... ఆడపేరులాగా వుంది. ఇది మగ పిల్ల కాదా డాడీ? నువు చెప్పమ్మా?" అంది.

"అయితే.... రాము" అంది శారద. బహుశా ఈ విడకి ఎక్కువగా నచ్చిన పేరేమో అని అనుకున్నాను.

"మరీ పాతదిగా వుందమ్మా!" అంది ప్రణుతి పేరు కుదరలేదన్న భాదతో.

'నీకు నచ్చిన పేరు చెప్పమ్మా!" అన్నాను.

"మనమేం పేరు పెట్టాలనుకున్నామే!" అంది ప్రణుతి స్నేహితులవైపు చూస్తూ. ఓపాటికే ముందే నిర్ణయించుకుని వచ్చారన్నమాట.

అందరూ కోరస్‌లో "ట్వింకిల్" అన్నారు. ఆ పేరు అద్భుతంగా వుందని నేను, శారద ఒప్పుకోక తప్పలేదు. శారద అందరికీ టీ, బిస్కట్స్ అందించింది కుక్కపిల్లను తీసుకొచ్చి టేబిల్‌పై కూర్చోబెట్టింది ప్రణుతి.

"ట్వింకిల్, ట్వింకిల్, లిటిల్ స్టార్
హౌ ఐ వండర్ వాట్ యు ఆర్
అప్ అబౌవ్ ది వరల్డ్ సోహై
లైక్ ఎ డైమండ్ ఇన్‌ది స్కై" అంటూ అదేదో పేరంటపు పాటలాగ అందరూ లయబద్ధంగా పాడసాగారు.

"ట్వింకిల్" అంది ప్రణుతి గట్టిగా రెండు చెవులూ ముందుకూ, వెనక్కూ ఊపింది కుక్కపిల్ల వింటున్నట్టుగా మళ్ళీ "ట్వింకిల్!" అంది. ఈసారి తలతిప్పి చూసింది ప్రణుతివైపు. "ట్వింకిల్!" ఇంకోసారి అంది తోక ఊపుకుంటూ లేచి నిల్చుంది. ఒక్క వూపున క్రిందకు దూకి, కాంపౌండులోకి పరుగెత్తుకెళ్ళింది. అందరూ దాన్ని "ట్వింకిల్, ట్వింకిల్" అని పిలుస్తూ వెళ్ళిపోయారు.

వారం రోజులు అలవాటు పడ్డ తరువాత "ట్వింకిల్" అని పిలిస్తే, ఎక్కడున్నా పరుగెత్తుకొచ్చేది. రోజూ సాయంకాలం పూట దానితో ఆడుకోడానికి అలవాటు పడింది ప్రణుతి. శారద కూడా దాని చిలిపి చేష్టలను నవ్వుతూ గమనిస్తుండేది.

ఒక రోజు శారద ట్వింకిల్‌ని ఇంట్లో వుంచి తాళంవేసి బజారుకు వెళ్ళాల్సి వచ్చింది. ఓ రెండు గంటల తరువాత ఇంటికొచ్చి తలుపు తీసేసరికి, అది మీదిమీది కెగబడుతూ, కాళ్ళచుట్టూ తిరుగుతూ, కుయ్ .కుయ్. .మని రాగాలు తీస్తూ ప్రేమగా తన కాళ్ళు రెండూ నాకుతూ, నానాహంగామా చేసింది దానితో ట్వింకిల్ మీద గల ద్వేషమంతాపోయింది శారదకు.

అలాగా ఓ రెండు నెలలు అందరికీ హాయిగా గడిచిపోయాయి మా ట్వింకిల్‌తో.

"శారదా! నా ఎల్టీఎఫ్. సి. శాంక్షన్ అయింది రేపే మనందరం ఊరెళ్ళిపోతున్నాము. ఒక్క నెల రోజులు హాయిగా గడిపి వద్దాం!" అన్నాను. ఆ న్యూస్‌కు శారదచాలా సంతోషించింది. శారదదీ, నాదీ ఒకే ఊరు కావడంవల్ల, ఆమె తరఫు నుండో, నావైపు నుండో ఎవరో ఒకరు అపుడపుడూ వచ్చేవారు అందువల్ల 'మాకు మా ఊరు వెళ్ళడం అంత అవసరమనిపించలేదు ఇప్పటికైనా వెళ్ళడం శారద పోరగా, పోరగా కుదిరింది.

ప్రణుతి స్కూలునుండి రాగానే ఈ విషయం చెప్పాను. ఊరంటే అది సంబరపడిపోయింది. "మరి! మన ట్వింకిల్‌ని కూడా తీసుకెళ్దామా?' అంది. అసలు దాని ప్రసక్తే మరిచిపోయాము. అంత దూరం దాన్నెలా తీసుకెళ్ళగలము? పైగా విచిత్రంగా వుంటుంది కూడా!

"ప్రక్కింటి ఆంటీ వాళ్ళ యింట్లో వదిలి వెళదాం బేబీ! మళ్ళీ మనం తొందరగా వచ్చేస్తాం కదా!" అన్నాను.

"వాళ్ళు సరిగా చూసుకోరేమో డాడీ!" అంటూ తన అనుమానాన్ని వ్యక్తం చేసింది.

"మనం చెప్దామమ్మా! పాలవాణ్ణి పాలు వాళ్ళింట్లో పోయమందాం! దాని బిస్కట్లు వాళ్ళ కిద్దాం!' అన్నాను. అన్యమనస్కంగానే "సరే' అంది ప్రణుతి, ఆ మరుసటి రోజు బయలుదేరి ఊరువెళ్ళాము.

*　　*　　*

ఆ రోజు రాత్రి అలవాటు ప్రకారం రెండు గంటలకు మెలుకువ వచ్చింది. ప్రక్కకు తిరిగి చూశాను. ప్రణుతి లేచి కూర్చుని, దేని కోసమో బెడ్ మీద వెతుకుతోంది. "ఏమిటమ్మా!" అన్నాను. "ట్వింకిల్ ఏది నాన్నా?" అంది. "అది ఇక్కడ లేదమ్మా! అక్కడ మనింట్లో,,, అదే .. ఇంజనీర్ ఆంటీ వాళ్ళింట్లో వుంది ఇది తాతయ్య యిల్లు" అన్నాను. పరిసరాలు ఒకసారి గమనించి "ట్వింకిల్ ఎలా వుందో!" అనుకుంటూ పడుకుంది.

ఉదయం నేను నిద్ర లేవగానే, "నాన్నా నాకు ట్వింకిల్‌ని చూడాలని వుంది!" అంటూ బాంబు పేల్చింది ప్రణుతి.

"ఇల్లు విడిచి రెండు రోజులైనా కాలేదు. అపుడే బెంగేమిటమ్మా! ఆంటీ వాళ్ళు బాగానే చూసుకుంటారు కదూ!! ఇంకో రెండు వారాలు వుండి వెళ్ళిపోదాము." అంటూ సముదాయించాను.

"ఊహూ . నాకిపుడే వెళ్ళిపోవాలి!" అంటూ మంకుపట్టు పట్టింది

"సరేలే! ముందు వెళ్ళి టిఫిన్ చేసిరా!" అన్నాను.

'నిజమేనా?" రెట్టించి అడిగింది

"వెళదాం!' అన్నాను.

నా బాల్య స్నేహితుడిని కలుసుకోవడానికి ప్రక్క

వూరు వెళ్ళాము. ప్రణుతి టిఫిన్ చేసి వచ్చి నా కోసం వెతికింది. నా ఫ్రెండ్ బలవంతం చేయడం వల్ల ఆ రాత్రి వాడింట్లోనే వుండిపోయాను. ఉదయం ఇంటి కొచ్చేసరికి ప్రణుతి మంచం పట్టేసింది. డాక్టర్ వచ్చి పరీక్ష చేస్తున్నారు. శారద కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుని చూస్తూంది.

"ఏమయింది?" అన్నాను కంగారుగా శారదతో.

"మీరు వెళ్ళి నప్పటి నుండి ట్వింకిల్, ట్వింకిల్ అని ఒకటే గొడవండీ! మీరేమో పోదామని చెప్పారట మీరు కన్పించక పోయేసరికి, ప్రొద్దున చేసిన టిఫిన్ తప్ప ఇంత వరకూ పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు" అంది.

"ఎలా వుంది డాక్టర్?" అన్నాను.

"ఆహారం తీసుకోక పోవడం వల్ల నీరస మొచ్చింది. కొద్దిగా జ్వరముంది. ఇంజక్షన్ చేశాను. ఈ మాత్రలు వాడండి తగ్గిపోతుంది" అంటూ వెళ్ళిపోయాడు

ప్రణుతి దగ్గిర కూర్చుని, తలను నా ఒళ్ళో పెట్టుకుని "బేబీ!" అన్నాను. నా గొంతుకను గుర్తుపట్టి మెల్లగా కళ్ళు తెరిచింది "ఎలా వుందమ్మా?" అన్నాను. "ట్వింకిల్ కావాలి డాడీ!" అంది. "ఈ మాత్ర వేసుకోమ్మా! నీకు సుస్తీ తగ్గగానే వెళ్ళిపోదాం!" అన్నాను

"నాకు వద్దు పో! అక్కడ నా ట్వింకిల్‌కు ఎవరు అన్నం పెడతారు, పాలెవరు పోస్తారు? నాకు ఇపుడే ట్వింకిల్ కావాలి" అంది గుక్కపట్టి ఏడుస్తూ

## నీ చేతిలో నే వుంది

కడలిని
పడవ
చీల్చే వరకు
కడలి
అబేద్యం!
చీకటిని
చిరుదీపం
చీల్చే వరకు
చీకటి
అగమ్యం!

-అడిగోపుల వెంకటరత్నమ్

"అంటీ వాళ్ళకు నేను వుత్తరం వ్రాస్తాను కదూ! దాన్ని బాగా చూసుకోమని! నీకేం దిగులు వద్దు. ఈ మాత్ర వేసుకో!" అన్నాను.

"మరి.. దానికి మటన్ ఎవరు పెడతారు?" అంది.

"వాళ్ళే పెడతారు." అన్నాను.

"వాళ్ళు మాంసం తినరుగా!?" ఇంకో ప్రశ్నకు గానీ, సమాధానానికి కానీ అవకాశమీయకుండా వెంటనే అంది. అబద్ధాన్ని కూడా అందంగా చెప్పలేకపోయి నందుకు నొచ్చుకున్నాను.


'నాకు ట్వింకిల్‌ని ఇస్తారా ఇవ్వండి. లేకపోతే నేను అన్నం అసలు ముట్టుకోను " అని తెగేసి చెప్పేసింది. అది చెప్పి, ఇది చెప్పి ఆ రోజు గడచిపోయింది. కానీ ఆ రోజు కూడా ఏమీ తినలేదు ప్రణుతి

ఆ మరుసటి రోజు అందరికీ భారంగా తెల్ల వారింది. డాక్టరు వచ్చారు, చూశారు జ్వరం తగ్గిపోయింది కానీ . ట్వింకిల్, ట్వింకిల్ అని ఒకటే కలవరింత శబ్దం కూడా స్పష్టంగా రావడం లేదు పెదవుల కదలికను బట్టి అర్థం చేసుకోవాల్సి వస్తోంది మూసిన కన్ను అస్సలు.తెరవడం లేదు అది బాహ్య ప్రపంచంలోనే లేదు ప్రణుతి కోమాలోకి వెళ్ళిందని డాక్టరు చెప్పారు. వెంటనే టౌనుకు తీసుకెళ్ళమన్నారు.


'మనం తిరిగి వెళ్ళిపోదామండీ! ఇదేదో నా బిడ్డ ప్రాణాల మీదికి వచ్చేటట్టుంది. ఆ కుక్కపిల్లను చూస్తేనే కానీ దీని మనసు కుదుట పడేటట్టు లేదు." అంది శారద ఏడుస్తూ.

"అవును బాబూ! అంతగా అయితే అక్కడే ట్రీట్‌మెంటు ఇప్పించవచ్చు నేను కూడా మీతో వస్తాను వెంటనే బయలుదేరండి." అంటూ మానాన్న కూడా తొందర చేశాడు ఇంకేం ఆలోచించకుండా వచ్చేశాము.

బస్ స్టేషన్‌లో దిగి ఆలస్యం చేయకుండా ఆటో లో ఇంటికి వచ్చాము ఇంటి తాళం తీసి ప్రణుతిని మంచంలో పడుకోబెట్టాను. వండాలోకి వచ్చి, "ట్వింకిల్ . ట్వింకిల్" అని గట్టిగా అరిచాను. దాని జాడ ఎక్కడా అగుపించలేదు ఒక్క పరుగున ప్రక్కింటి కెళ్ళాను. ఆవిడ నన్ను చూడగనే రిలీఫ్

# ఈ వేమన పద్యాలు




తొత్రివాని మిగుల తొందరబెట్టకు
వెత్రివాని మాట వినగరాదు
వెత్రి కుక్కబట్టి వేటాడ వచ్చునా
విశ్వదాభిరామ వినురవేమ

## మైడియర్ ట్వింకిల్

ఫీలయినట్టు, "హమ్మయ్య!.....వచ్చేశారా? మాకు సగం బెంగ తీరిపోయిందండి! మీరు వెళ్ళినప్పటి నుండీ అది చుక్క మంచినీళ్ళు కూడా త్రాగలేదంటే నమ్మండి! దాన్ని సక్రమంగా మీకు అప్పగించ గలమో, లేదో అని భయపడ్డాము." ఇంకా తన 'ఉపన్యాసాన్ని పొడిగించేదేమో! "అది ఇపుడెక్కడ?" అంటూ అడ్డు తగిలాను. "రెండు రోజులనుండే అది కనిపించడంలేదు. అది వస్తుందేమోనని మేము కూడా ఎదురుచూస్తున్నాము." అంటూ చావు కబురు చల్లగా చెప్పింది. ఆ మాట విని నేను నిశ్చేష్టుడ నయ్యాను. ఇప్పుడెలా? భారంగా అడుగులు వేస్తూ ఇంట్లోకి వెళ్ళాడు. శారద కోటి ఆశలతో ట్వింకిల్ కోసం ఎదురుచూస్తోంది. ప్రణుతి ట్వింకిల్‌ని మంత్రంలా జపిస్తూనే వుంది. నా ఒళ్ళంతా చెమటపట్టి ఫెయింటయి కుర్చీలో చతికిలబడ్డాను. "అది.....లే....దు రెండు రోజులు నుండి.....యింటికే రాలేదట" అంటూ కళ్ళు మూసుకున్నాను. శారద ముఖంలోని దీనత్వాన్ని చూడలేక.

ఇంతలో "కూ.....య్.. .య్"మని శక్తినంతా కూడదీసుకుని, బాధాపూరితమైన శబ్దం, మైలు దూరంనుండి వినిపించినట్టయింది. నాలో ఆవరించిన నీరసం ఆ కూతతో పటాపంచలయి పోయింది ఒకవుదుటున మే మంచరం గుమ్మంలోకి వచ్చి చూశాము. యుద్ధ భూమినుండి రక్తసిక్తమై తిరిగొచ్చిన వీరుడిలా. ట్వింకిల్ ఒళ్ళంతా ఎర్రటి మరకలతో, కాలొకటి గోడను ఆసరాగా చేసుకుని భారంగా అడుగులు వేస్తూ నెమ్మదిగా వస్తోంది నేను నడువలేను నా దగ్గరకి రండి అన్నట్లు తల వూపుతోంది నేను వెళ్ళి దానిని నా రెండు చేతులలోకి తీసుకున్నాను ఆప్యాయంగా నా చేతిని నాకింది దాన్ని చూస్తుంటే నా గుండె తరుక్కు పోయింది ఎక్కడ ముట్టుకున్నా గాయాలే! తోక మధ్యలో విరిగిపోయి వ్రేలాడుతూంది ఒక కన్ను బాగా చితికిపోయి దానిమీద రక్తం గడ్డకట్టుక పోయింది తెల్లటి బొచ్చంతా. ఎర్రటి రక్తంతో తడిసిపోయి వుంది. దాని ఈ స్థితికి కారణం వీధి కుక్కలేనా. ఏ అల్లరిపిల్లలైనా కావచ్చు దాని ఎముకలు నా చేతికి సూదుల్లా గుచ్చుకుంటు న్నాయి. అది కష్టంమీద శ్వాస పీలుస్తోంది. అది శ్వాసించినప్పుడు దాని పొట్ట అతుక్కుపోయి, ప్రేగులు కూడా కరిగిపోయాయా అన్పించింది. దాన్ని తీసుకుని ప్రణుతి మంచం దగ్గరకు నెమ్మదిగా నడిచాను.

"ప్రణుతీ! ఇదిగోమ్మా!" నీ ట్వింకిల్! ఒక్కసారి కళ్ళు తెరిచి చూడమ్మా!" అన్నాను. పలువరిస్తుందే తప్ప తెలివి తెచ్చుకోవడం లేదు. ట్వింకిల్‌ని మంచం మీద పడుకోబెట్టి, ప్రణుతి చేయితీసుకుని దాని శరీరంమీద వుంచి నిమిరించాను. ట్వింకిల్ ఒక కన్ను నుండి నీరు కారుస్తూ ప్రణుతి వైపు దీనంగా చూస్తోంది. ప్రణుతిలో పలవరింత ఆగిపోయింది. కనుబొమలు రెండూ దగ్గరకొచ్చాయి. కళ్ళు మూసుకునే చేత్తో దాన్ని తాకింది మెల్లగా కళ్ళు విప్పింది. లేచి కూర్చుంది.

"ఇదేమిటి డాడీ! ఇది మన ట్వింకిలేనా? ఒళ్ళంతా ఈ గాయాలేమిటి?" అంటూ ఆశ్చర్యంగా దాన్ని గుండెలకు హత్తుకుంది. ఆ కుక్కపిల్లకు బాధ కలిగిందో, ఆనందం కలిగిందో మరి చిత్రంగా మూలిగింది. మెల్లగా తన తలను పైకెత్తి నాలుకను బయటకు చాపింది. ప్రేమగా ప్రణుతి ముఖాన్ని నాకింది. నేను బిస్కట్ ప్యాకట్ ప్రణుతికి అందించాను. అందులోనుండి ఒక బిస్కట్ తీసి ట్వింకిల్ నోటిదగ్గర పెట్టింది. దాన్ని తన పళ్ళతో అందుకుని అందరివైపు ఒకసారి చూసింది.... అంతే.....ప్రణుతి చేతులనుండి జారిపోయి మంచంమీద నుండి క్రిందకు, కదలక అలాగే వుండిపోయింది. దాని ప్రాణాలు పోయాయి. ఆత్రుతగా ప్రణుతి మంచంమీద నుండి క్రిందికి వంగి చూసింది. తన "ప్రాణం"నిశ్చలంగా పడివుంది.

ఒక్కక్షణం....ఒకే ఒక్క క్షణం ప్రణుతి గుండె పనిచేయడం మానివేసింది. ఆ "క్షణం" చాలు. తను ట్వింకిల్‌ను చేరుకోవడానికి ఆ "క్షణానికి" ప్రణుతి "ఆత్మ" మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంది. తన ప్రాణానికంటే ఎక్కువగా అభిమానించే ట్వింకిల్‌తో కలిసి ఇంకో లోకానికి ప్రయాణం సాగించింది ప్రణుతి. □